REGD. No HNL 18 ESTD 1930 8-3-1991 శుక్రవారం రు. 1.50 లు

జమీన్ రైతు

కలర్ ఆటో జెరాక్స్
రాధా థియేటర్ ఎదురుగా
శ్రీ రాఘవేంద్ర ఆటో జెరాక్స్-నెల్లూరు
ఫోన్ : 23649

సంపుటి: 62 సంచిక: 10 స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి సంపాదకుడు : నెల్లూరు డోలేంద్రప్రసాద్

నాయకుల్లో కలవరం- ముఖ్యమంత్రికి పరీక్ష!



మూడ్నాళ్ళ ముచ్చటే అయింది ?

చంద్రశేఖర్ రాజీనామా పర్యవసానంగా రాజకీయ ప్రకంపనలకు లోనయ్యే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటిది. కాంగ్రెస్‌కున్న 196 మంది సభ్యులలో ఒక్క రాష్ట్రం నుంచి అత్యధికులను (39 మంది) పార్లమెంటుకు పంపిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కావడమే అందుకు కారణం. తమిళ, కన్నడ, మరాఠ్వాడాలనుంచికూడా కాంగ్రెస్ ఎమ్పీలున్నప్పటికీ, సంఖ్యలో తెలుగువారిదే పైచేయి. ఎన్నికలంటూ వస్తే కాంగ్రెస్‌ను భయపెట్టగల ప్రతిపక్షం వున్నదికూడా ఆంధ్రలోనే!

అందువల్లనే అక్కడ ఢిల్లీలో చంద్రశేఖర్ రాజీనామా గోషిస్తోకాదన్న వార్త, ఇక్కడ హైదరాబాదులో స్కడ్ మిసైల్ మాదిరి పర్యవసించింది దాన్ని ప్రతిఘటించేందుకు ఎవ్వరిదగ్గరా ''పేట్రియాట్''లు లేవు. పిసిసి నేత శ్రీ హనుమంతరావు ఈ వార్తవిని గంగవెర్రులెత్తి, గాంధీభవన్‌లో అనుచరులసభ్య కూడ్చుని ఊరేగిస్తే, ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దనరెడ్డి మాత్రం గరళం మ్రింగిన శివుడిలాగా, నిశ్శబ్దంగా సెక్రటేరియట్ సమావేశంలోనిమగ్నమైపోయారు. స్వాతంత్ర్యం పత్రికలవాళ్ళు ఎంత గుచ్చిగుచ్చి అడిగినా 'రాజకీయ కొరకని అవాక్కు ...మావం' పని తప్పించుకొని గగనమార్గంలో ఇంద్రప్రస్థం వెళ్ళిపోయారు. రాజశేఖరరెడ్డి, వెంగళరావు, శివశంకరాది ఎమ్పీలందరూ అంతకుముందే ఢిల్లీలో మకాం పెట్టి వున్నారు. వీళ్ళలో ఏ కొందరు నాయకులైనా తిరిగిరాలేదే. ఢిల్లీ పరిణామాల ప్రభావం రాష్ట్రంపై ఏరూపంలో వుంటుందన్నది ఊహించడం కష్టం.

రాష్ట్రంపై ఢిల్లీ పరిణామాల ప్రభావం

అయితే మంత్రులు, ఎమ్మెల్యేలాది ద్వితీయశ్రేణి నాయకులు ఇంత కాలం ఉగ్గబట్టుకొని వుండలేకదా: పత్రికలవారికి అంతకంటేఎక్కువ కతూహలం. దానితో చర్చలు, ఊహాగానాలు యథేచ్ఛగా జరిగిపోతున్నాయి. చంద్రశేఖర్ పేల్చిన బాంబుకు తొలిగా బలయ్యేది పార్లమెంట్ సభ్యులే! ఎన్నికలకు తాము సిద్ధమని రాజీవ్ గాంధీ ప్రకటించేశారు కాబట్టి. వీరందరి పదవీ భోగానికి ఆయువు తీరినట్లే లెక్క. ఇప్పటికిప్పుడు ఎన్నికలబరిలోకి దిగడానికి ఏ ఎమ్పీకూడా సిద్ధంగా లేడు. జలగం వెంగళరావు వంటి సీనియర్ నాయ

—తరువాత 6 వ పేజీలో

ఇళ్ళు కట్టడమొక
యజ్ఞం కాకూడదు
అన్ని సకాలంలో,
సరైనవి లభ్యమవడం
అదొకవరం.
ఆ వరం సఫలంచేసేందుకు,
మీ సుందర భవనాలను
కళాత్మకంగా తీర్చిదిద్దడానికి
పదికాలాలపాటు నిల్చేందుకు
స్వచ్ఛమైన సిమెంటు
అసలైన స్టీలు
అందుబాటైన ధరలకే
మీకందిస్తాం, రండి.

మా అనుబంధ సంస్థలు
కామాక్షి ఏజెన్సీస్
ట్రంకురోడ్డు-నెల్లూరు
కోరమాండల్ సిమెంట్ డీలర్స్
కనకదుర్గ స్టీల్ ట్రేడర్స్
ఏ.సి. నగర్-నెల్లూరు
రాశి సిమెంట్ డీలర్స్

మా సంస్థకిది పదవ వార్షికోత్సవం!
అందరికీ మా హృదయపూర్వక అభివందనం!!



మార్చి 12 మాకు పుట్టినరోజు
కామాక్షి స్టీల్స్
ఫోన్స్ : 25575, 27687, రెసి : 25727 (KRK), 25309 (GRR)
హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు: జి.సి., జి.పి., బి.పి., షీట్స్, టార్‌స్టీల్స్, అంగిల్ అయిరన్, ఛానెల్స్, ప్లేట్స్, రాడ్స్, రౌండ్స్ మొదలగునవి.
నెల్లూరు జిల్లా డంప్ స్టాకిస్టులు : కేసోరామ్ అజంతా సిమెంట్ (బిర్లా తయారీ)
భారీ కట్టడములు, ఫ్యాక్టరీలు, థియేటర్లకు కావలసిన సిమెంట్ అందుబాటైన ధరలకు సప్లయిచేయుట మా ప్రత్యేకత

ఇద్దరు గూండాల మధ్య ఆహుతైన అరబ్ ప్రజలు!

గల్ఫ్‌లో తొంగిచూసిన దిమ్మెంటి జార్జి వస్త్రాధి అమెరికా అందాదీసమను తుకు తోకను విచ్చుపెట్టుకొని లంకను తగలబెట్టి పోతే తిరిగి కట్టుకోవడానికి రావణ బ్రహ్మ దగ్గర మంత్ర తంత్రాలున్నాయి; రావణ మూతా వుంచింది. కానీ సద్దాం హుసేన్ దగ్గర అవేమీలేవు. ఆయనకు మిగిలింది తీరని అవమానం, పగతో రగిలిపోయే



సద్దాం హుస్సేన్

హృదయం; ఇరాక్‌కు మిగిలింది ఎత్తి పారేయడానికి కూడా అలవికాని శవాల గుట్టలు-ఎటు చూసినా శ్మశానాన్ని తలపింపజేసే వినాశకర దృశ్యాలు.

సద్దాంపై గెల్చిన సంతోషంతో విజయోత్సవాలు జరుపుకొంటున్న జార్జి బుష్ చెవికి లక్షలాది ఇరాక్ ప్రజల మరణరోదన వినిపించలేదు చేరినా, వాటిని పాప్ సంగీతపు హోరులాగా విని ఆనందిస్తూ ఉన్నాడేమో బుష్. అరబ్ యుద్ధ అంతం తర్వాత ఆలోచించేటప్పుడు ఇటు బుష్ అటు సద్దాంలు ప్రపంచ నాయకులుగా కన్పించడం లేదు; దేశ నేతలుగా కూడా కన్పడడంలేదు; మానవ విలువలను గానీ ఊహించడానికి మనసొప్పడంలేదు. ఈ అర్ధశతాబ్దంలో బొమ్మలు చిరుతెరపై కన్పడగానే చప్పట్లు కొట్టే ఇద్దరు గూండాలుగా గోచరిస్తున్నారు మానవత్వమున్నది కలికానికైనా లేని దానవులుగా కన్పిస్తున్నారు.

> **ఇరాక్ యుద్ధంలో అమెరికా మానవతారహితంగా ప్రవర్తించింది!**

సద్దాం చేసింది తప్పే; ముమ్మాటికీ అతడి కువైట్ దురాక్రమణ మదోన్మత్త చర్యే; దానిని ప్రపంచం ఖండించవలసిందే; అతడికి జన్మలో మళ్ళీ అటువంటి అకృత్యాలకు తలపడనిరీతిలో బుద్ధిచెప్పవలసిందే; కువైట్ ప్రజలకు పడిన శృంఖలాలను తెగత్రెంచవలసిందే; ఐక్యరాజ్యసమితి తీర్మానాలను నెరవేర్చవలసిందే కాని ఆ సాకుతో అమెరికా సృష్టించిన నరమారణహోమం మాత్రం ఇంకా ఘోరమైనది.

చరిత్రలో ఛంఘీజ్‌ఖాన్ వంటి పరమ కసాయి పాలకులకంటే హీనంగా, పాశవికంగా ప్రవర్తించింది అమెరికా. నవనాగరిక ప్రపంచం బానిసకాలముందు తలదించుకోవలసినరీతిలో వ్యవహరించింది అమెరికా. సద్దాంపై వ్యక్తిగత వైరంలో వున్న ద్వేషాన్ని సాకుగా చేసుకొని అమాయక ఇరాక్ ప్రజల జీవితాలను కాలరాచింది అమెరికా.



జార్జి బుష్

గల్ఫ్‌యుద్ధంలో ఇరాక్ గడ్డపైన అమెరికా సైన్యం సృష్టించిన విధ్వంసాన్ని, విలయాన్ని చూస్తుంటే అమెరికా నేతలు తమను తాము నాగరికులుగా చెప్పుకుంటారా అన్న సందేహం కల్గుతుంది. బాగ్దాద్, బస్రా వంటి నగరాలను అమెరికన్ విమానాలు నేలమట్టంచేశాయి. చెప్పుకోదగ్గ భవంతి ఆ రెండు నగరాలలో మిగలలేదు. దానికి కరెంటు లేదు, నీళ్ళు లేవు, ఆస్పత్రులు లేవు. మందులు లేవు. తినడానికి చాలినంత తిండి లేదు. తిరగడానికి వాహనాలు లేవు, వాహనాలకు పెట్రోలు లేదు. ఒక్క నెలరోజులలో ఆ అధునాతన నగరాలు రెండింటినీ రాతియుగంరోజులకు నెట్టివేసింది అమెరికా సైన్యం.

ఇంకొక ప్రక్క కనీసం లక్ష 50 వేల మంది సైనికులు ఈ పోరులో హతమారిపోయారు. మూడంటేమూడు రోజుల భూతలయుద్ధంలో అమెరికా సైనికులు, ఇంతమందిని కలుగుల్లోని ఎలుకలను చంపినట్లు చంపారు. అనాటి చెంఘీజ్‌ఖాన్ విమరుపాటులో ఏ ఒక్క క్షణమైనా కరుణ, జాలి ప్రదర్శించి వుంటాడేమో కాని, బుష్ బండరాతి గుండెలో మాత్రం జాలి అనే పదార్థానికి చోటు దొరకలేదు.

యుద్ధంలో సైన్యం చావడం సహజమే. కాని ఇరాక్ లొంగింది అధికాదు. యుద్ధం మాని వెనుదిరిగి వస్తుండిన ఇరాక్ సైనికులను వెంటాడి, వేటాడి, చుట్టుముట్టి, నిర్దాక్షిణ్యంగా చంపారు. యుద్ధంలో తన ఓటమిని సద్దాంహుసేన్ బేషరతుగా అంగీకరించిన తర్వాతకూడా పిచ్చిపట్టిన మత్తగజంవలె వీరంగమాడి శవాల రాసులు పోగేశారు. ఐక్యరాజ్యసమితి నిస్సహాయంగా, నిశ్చలంగా ప్రేక్షకురాలివలె చూస్తూవుండిపోవడంతో తమచిత్తంవచ్చినట్లు ప్రవర్తించారు ప్రపంచదేశాల అభిప్రాయాలన్నింటినీ ప్రక్కనబెట్టి, పచ్చిపెత్తందారులు ప్రవర్తించారు.

ఒకరిలో మృగరాజువలె అమెరికా వ్యవహరించడానికి కారణం-అంతర్జాతీయంగా రష్యా బలహీనపడడమే కమ్యూనిస్టు దేశాలలో వచ్చిన పరిణామాలు తిరుగుబాట్లు, స్వదేశంలో గోర్బచేవ్

—కొరవ 8వ పేజీలో

WANTED REPRESENTATIVE

Wanted an young, Enthusiastic Marketing Representative who have a flair of sales talk to Mobilise Advertisements for Zamin Ryot Weekly Remuneration will be Commensurate with the Performance.

Contact Personally
Manager-Zamin Ryot-Nellore

ఇండ్ల స్థలము అమ్మబడును

నెల్లూరు బాలాజీ నగర్, తారురోడ్డు, మునిసిపల్ కొళాయి త్రిపేటలు గలది-చిల్లకూరు రమణారెడ్డిగారి ఇంటి ప్రక్కన తూర్పు ఉత్తరం రోడ్డుగల 100 అంకణముల స్థలం ఒక్కటిగాగాని లేక విడివిడిగాగాని అమ్మబడును. వివరాలకు సంప్రదించండి.

ఫోన్ నెల్లూరు : 28766

బిల్డింగ్ బాడుగకు కావలెను

వాలగు లేక ఐదు బెడ్‌రూములు కలిగి, సుమారు 2000 చదరపు అడుగుల పైగా కట్టబడి వుండి, కారు పార్కింగ్, గార్డెన్ మరియు అన్ని వసతులుగల గృహము బాడుగకు కావలెను. సరస్వతి నగర్ సుజాతమ్మ కాలని, మిలటరీ కాలని వి.ఎ.ఎం. కాన్వెంటులో ఉన్నయెడల ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తికలవారు ఈ క్రింది చిరునామాకు 15.3.91 తేది లోపల సంప్రదించవలయునని కోరుతున్నాము

Advt. BOX NO. 433
ZAMIN RYOT, NELL-524001

పినాకినీ తీరం

'అజ్ఞాతవాసం' అందరికీ అవసరమే!

జర్నలిస్టులు, పోలీసు వృత్తులు నేరస్తుల ప్రవృత్తులు దాదాపు ఒకేవిధి ఒకేదిశపిస్తుంటాయి అందరూ పత్రికా రచయితలకు పరిశోధనాత్మక జర్నలిజంలో ప్రత్యేకంగా కృషి చేసేవారికి ఇది వర్తిస్తుంది. నేరపరిశోధనలో నేరాలు, క్రైం ప్రోగ్రామింగ్ చేసే వ్యక్తులనుండి వివరాలను రాబట్టడంలో సీనియర్ క్రిమినల్ లాయర్‌కు మించిన పరిజ్ఞానం కొందరు జర్నలిస్టులకు వుంటుంది. అది చదివితే వచ్చేదికాదు. నేర్చుకుంటే అబ్బేదికాదు; అవసరం, ఆసక్తి, అభిరుచి, అనుభవం జర్నలిస్టును అందులో తీర్చిదిద్దుతాయి.

అంత పరిశోధనాత్మకవార్తగా చెప్పుకోదగింది కాకపోయినా, నెత్తిమీద వున్న ఫైళ్ళబరువును కాసయినా తగ్గించుకోడానికి ముఖ్యమంత్రి శ్రీ జనార్దనరెడ్డి 5 తేది 'అండర్ గ్రౌండు'కు పోయాడని 8 తేది ఒక తెలుగు దినపత్రిక ఇచ్చిన వార్త పరిశోధనాఫలితంగా దొరికిన ప్రత్యేక వార్తక్రింద వస్తుంది. 4 తేదీ జనార్దనరెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి కుమారై పెళ్ళికి పూనేకు పోయివచ్చాడు. అంతే, మళ్ళీ 6 తేది ప్రొద్దుటివరకు ఎవ్వరికీ కనపడలేదు, వినబడలేదు. ఆయన అదృశ్యం రాజధాని విలేఖరులకు కష్టసాధ్యమైపోయినట్లుంది. కొన్ని పత్రికలైతే రాజీవ్‌గాంధీతో చర్చించడానికి ఢిల్లీకి పోయాడని వూహించాయికూడా. కాని అసలుకు అసలుసంగతి పట్టేశాప— పేరుకొనిపోయివున్న ఫైళ్ళను పరిష్కరించడానికి ముఖ్యమంత్రి ఆయన ఒక రహస్య ప్రదేశంలో ఏకాంతంగా గడిపారట. ఆ రహస్య స్థావరం ఎక్కడో దూరం అనుకున్నారుగాని, అది ఆయన బంగళాయేనట ఆఫీసే పేరుకు లెక్కపెట్టే పత్రికలవాళ్ళనుకూడా ఎట్లా బురిడీ కొట్టించాడో చూడండి జనార్దనరెడ్డి!

ఈవిధంగా ఒక్క జనార్దనరెడ్డేకాదు, పెద్దపదవిలోవున్న ప్రతిఒక్కడు అప్పుడప్పుడు అండర్‌గ్రౌండ్‌లోకి పోతప్పదు. శ్రీమతి ఇందిరాగాంధీ విశ్రాంతి పేరుతో సుదూరపు ప్రకృతి రామణీయక ప్రదేశంలో రెండుమూడు రోజులపాటు ఫైళ్ళలో మునిగిపోయేది; రాజీవ్ గాంధీకూడా అపనే చేసేవాడు. మామూలురోజులకంటే, ఆఫీసులోకంటే, అధికార నివాసంలోకంటే, ఎక్కువపని జేసినా 'విశ్రాంతి' పేరుచెప్పినందువల్ల విలాసవంతమైన జీవితాన్ని గడపడానికి పోయారని ప్రతిపక్షం విమర్శలకు వారు గురికావలసివచ్చేది. ప్రధానులు ముఖ్యమంత్రులేకాదు, జిల్లా కలెక్టర్లవంటివారు కూడా పేరుకపోయిన ఫైళ్ళను చూడటానికి ఒకటి రెండురోజులు ఏదైనా మారుమూల ప్రదేశంలో మకాం చేసేవారు. గతంలో నెల్లూరుజిల్లా కలెక్టర్లు కొందరు సంగం రహదారి బంగళాను ఇందుకోసం వినియోగించుకునేవారు. ఇప్పుడు పోకర్లు పెరిగిపోయాయిగదా!

అధికారంలోవున్న రాజకీయవాదులకుగాని, అధికార్లకుగాని విజిటర్లను చూడడానికి, ఫోనులో మాట్లాడడానికి, సభలు సమావేశాలకు హాజరుకావడానికి వున్న ప్రొద్దు చాలదు. ఇక ఫైళ్ళు ఎప్పుడు చూస్తారు? ప్రధానిగా పండిట్ నెహ్రూ రోజుకు పద్దెనిమిదిగంటలు పనిచేసేవాడని, వర్తర ప్రత్యేకతలు నిశిలో దేవ్ రికార్డర్‌కు డిక్టేట్ చేస్తే, ఉదయంవచ్చి వాటిని టైపుచేసేసరికి స్టెనోలకు నిద్రసరిపోదని చెప్పుకునేవారు. నెహ్రూ పాలు యోగాదు. ప్రధానిగా ముఖ్యమంత్రిగావుండే ప్రతివ్యక్తి నిద్రాహారాలుమాని పనిచేయక తప్పదు. ఆ పదవుల్లో వుండే మజావల్ల వారికి అలా అనిపించదు; అందుకోనే అనందానుభవిస్తారు!

జనార్దనరెడ్డికి కాలం చాలటంలేదు. సందర్శకుల ప్రేక్షకులు కూడా చాలాఎక్కువే. చూడడానికి వచ్చిన ప్రతిఒక్కరినీ పలకరింపుతో సంతృప్తిపరచాలనే నియమాన్ని పాటిస్తున్నందువల్ల, ఇతర చిల్లరమల్లర కార్యక్రమాలవల్ల ఆయన రాత్రి 1.30 వరకు పనిచేయవలసివస్తున్నదంటున్నారు. అధికార,శాసనసభసమావేశాలలోగా అన్ని జిల్లాలను ఒకసారి సుడిగాలి పర్యటనగా చుట్టిరావాలనే సంకల్పంతో ఒక్కోజిల్లాలో రెండురోజులు తిరుగుతున్నారు; ఇప్పటికి సగం జిల్లాలు పూర్తిచేసినట్లున్నారు. మధ్యలో ఢిల్లీ యాత్రలు ప్రముఖులతో సంభాషణలను ఆయన చాలతగ్గించివేశారు; ఒక్కనిమిషం పెదవి విప్పివిప్పకుండా పొదుపుగా మాటలు మాట్లాడుతున్నారు. కాలాన్ని, మాటలను ఇంత పొదుపుగా వినియోగిస్తున్నా ఆయనకు టైం చాలడంలేదంటే పనిభారంఎంతో వూహించుకోవచ్చు. అటువంటివ్యక్తి ఒక్కరోజు అజ్ఞాతంగా గడపవలసిన అవసరం కలగడంలో ఆశ్చర్యంలేదు. ఆశ్చర్యమంతా వేకువఝాము నుండి అర్ధరాత్రి వరకు టెలిఫోను చెవికి తగిలించుకొని వుండే వ్యక్తి, తెల్లవారకముందే టెలిఫోన్ రింగ్‌తో లేపే అలవాటుండే జనార్దనరెడ్డి అజ్ఞాతవాసపు మరురోజు ఉదయం ఎనిమిది వరకు నిద్ర లేవలేకపోవడమే! అంటే ఒక పగలు, ఒక రాత్రి పూర్తిగా ప్రజలకు దూరంగా ఫైళ్ళతో తాదాత్మ్యమంది పోయాడన్నమాట! ఒక్క జనార్దనరెడ్డే కాదు పెద్ద బాధ్యతల్లోవుండే ప్రతి ప్రజా

—కొరవ 8వ పేజీలో

సులభ వాయిదాలలో లభించును.



KONARK TV
(GRINDIC-WEST GERMANY TECHNOLOGY)
మరియు KONARK కలర్ & బ్లాక్ & వైట్ T.V.లు * V.C.R., V.C.P.లు * ...
వివాహాది శుభకార్యములకు మావద్ద వీడియో కవరేజ్ కలదు.
వివరములకు Ph: 7405
SOME THING SPECIAL
PINAKINI SUPER MARKET.
TRUNK ROAD, NELLORE.

జమీన్ రైతు

ఎన్నికలే శరణ్యం!

ప్రధాని చంద్రశేఖర్ రాజీనామా యిచ్చారు; పార్లమెంటు రద్దుకు సిఫారసు చేశారు. కాంగ్రెస్‌తోసహా అన్నిపార్టీలు కోరుతున్నాయి కాబట్టి మధ్యంతర ఎన్నికలుతప్ప మార్గాంతరంలేదు.

చంద్రశేఖర్ పదవిని వదలుతున్నారు అనడంకంటే పరువు నిలుపుకున్నారు, అభిమానాన్ని కాపాడుకున్నారు అనడం సముచితం. చంద్రశేఖర్ రాజీనామా ఆకస్మికమనేదితప్ప అది అనూహితమూకాదు, ఆశ్చర్యకరమూకాదు. పార్లమెంటులో పదిశాతం మంది సభ్యులుకూడా లేని చంద్రశేఖర్ ఏనాడైతే కాంగ్రెస్ బలంతో అధికారానికి వచ్చారో ఆనాడే అది అర్ధాయుస్సు ప్రభుత్వం అని తేలిపోయింది. బయటపార్టీ బలంతో ఏర్పడే ప్రభుత్వం రాత ఎప్పుడూ ఇంతేనని రుజువుకావడం ఈ పుష్కరకాలంలో ఇది మూడవసారి. 1979 లో చరణ్‌సింగ్ ప్రభుత్వం పార్లమెంటు ముందు నిలబడకుండానే పతనమైంది; గత నవంబరులో బి. జె. పి తన బలాన్ని ఉపసంహరించుకున్న తర్వాత వి.పి. సింగ్ ప్రభుత్వం పడిపోయింది. ఏ పార్టీ బలంతో తన ప్రభుత్వం నడుస్తున్నదో ఆ పార్టీ పెట్టిన షరతులకు ఊపిరితిరగక చంద్రశేఖర్ ప్రభుత్వం గుటుక్కుమన్నది. భాగస్వాములు కాకుండా బయటనుండి వచ్చే బలంతో ఏర్పడే మైనారిటీ ప్రభుత్వాలు మనలేకపోవడమేకాదు; స్పష్టమైన మెజారిటీ లేకుండా, ఆశయాల్లో విధానాల్లో పరస్పర భిన్న మార్గావలంబులైన పార్టీలవారితో కలసి అవకాశవాదంగా ఏర్పడే ప్రభుత్వాలూ బ్రతకవని రెండుసార్లు నిరూపణైంది. 1977 జనతా, 1989 జనతాదళ్ ప్రభుత్వాలు అంతరంగిక విభేదాలతో అర్ధాంతరంగా దిగిపోవలసిరావడమే అందుకు కారణం.

ప్రధాని కాగలిగాననే సంతృప్తికోసం కాంగ్రెస్‌ను నమ్ముకొని చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎంతతప్పో, నమ్మించి నట్టేటముంచిన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీవ్‌గాంధీది అంతకంటే ఘోరతప్పిదం. సూటిగా చెప్పవలసివస్తే అది తప్పిదంకాదు, నమ్మకద్రోహం! తనను నమ్ముకున్న ప్రభుత్వాన్ని, ఆత్మాభిమానాన్ని చంపుకొని, అపవాదులను భరిస్తూ, అడుగడుగున ప్రతిబంధకాలను అధిగమిస్తూ వంగివంగి నడుస్తున్న ప్రభుత్వాన్ని త్రోసివేయదగిన ప్రబలమైన కారణంకాదు- రాజీవ్‌గాంధీ ఇంటిముందు హర్యానా గూఢచారుల నిఘాసమస్య. అది ప్రభుత్వాన్ని పడగొట్టటానికి ఎన్నుకున్న ఒక నెపంమాత్రమే! బాధ్యతగలిగిన కాంగ్రెస్‌పార్టీ చేయదగిన పనిగాదిది. దీనివల్ల నష్టపోయింది చంద్రశేఖర్ కాదు, బలహీనమైన జనతాదళ్ (ఎస్) కాదు; ప్రజలదృష్టిలో పలుచనైంది, కళంకాన్ని కొనితెచ్చుకున్నది రాజీవ్‌గాంధీ నాయకత్వము, కాంగ్రెస్ మహాసంస్థ అని చెప్పకతప్పదు.

పార్లమెంటు మధ్యంతర ఎన్నికలు తప్పనిసరి అయ్యాయి; ప్రస్తుతసమయంలో ఎన్నికలంటే— న్యాయశాస్త్రవేత్త పాల్కీవాలా వెలిబుచ్చినట్లు— మళ్ళీ అస్థిరతను కోరితెచ్చుకోవడమే! కాని ప్రజాతీర్పుకు నిలబడడంతప్ప మరో దారితెన్ను కనపడడంలేదు. పార్లమెంటు రద్దు ఆలస్యంకావడం, కాంగ్రెస్ వైఖరి అస్పష్టంగా వుండడం వల్ల ఆపద్ధర్మ ప్రధానిగా రాజీవ్‌గాంధీని గద్దెఎక్కించే కుట్ర ఏదైనా వున్నదేమోననే అనుమానంతో చంద్రశేఖర్ బి. జె. పి. లతో సహా ప్రతిపక్ష పార్టీలన్నీ పునరైక్యమయ్యాయి. కాంగ్రెస్ నాయకత్వం వరుసగా చేస్తూవస్తున్న తప్పటడుగుల ఫలితంగా ఏర్పడిన మరో ప్రమాదకర పరిణామం ఇది. వెంటనే కాంగ్రెస్ ఎన్నికలకు సిద్ధమై, సుస్థిర ప్రభుత్వ నినాదంతో వాటిని ఎదుర్కోవడంతప్ప మరే ఇతర ఆలోచన చేసినా కాంగ్రెస్‌ను నామరూపాలు లేకుండా చేయడమే అవుతుంది!

50 ఏళ్ల క్రితం ఈ వారం

జమీన్ రైతు

7-8-1941

12 పేజీలు అణా

సత్యాగ్రహవార్తలు

దేశంలో మొత్తం మీద 3 లక్షల రూపాయలకు పైగా జరిమానాలు విధింపబడినవి. ఇందులో ఆంధ్రదేశానికే ప్రథమ తాంబూలం. అరెస్టుల మొత్తం 4749. ఇందులో జవహర్‌లాల్‌గారి రాష్ట్రానికి అగ్రస్థానం.

పత్తేఖాన్ పేటలో సత్యాగ్రహం

'జమీన్‌రైతు' కార్యాలయంలో కంపోజిటర్లయిన శ్రీ అరిగెల వీరరాఘవయ్య, గూడూరు శేషారెడ్డి గార్లు మార్చి 8 తేదిన పత్తేఖాన్‌పేటలో వినాయకుని గుడివద్ద సత్యాగ్రహం చేశారు. పేటలోని కౌన్సిలర్, పౌర ప్రముఖులు సత్యాగ్రహులకు పుష్పమాలలు వేసిరి.

గూడూరు రైతుసభలో కొట్లాట

సభాధ్యక్షులు : రా॥ సా॥ చిం॥ గోవిందరెడ్డి గారు

ప్రారంభకులు : సబ్‌కలెక్టర్ గిల్లిటీగారు

సభ గూడూరులో 5.8.41 సాయంత్రం సినిమాహాలులో జరిగింది. సభకు రెండు మూడు వందల మంది ప్రజలు వచ్చారు. అధ్యక్ష సంపూర్ణ ఉపన్యాసం అయిన తర్వాత గిల్లిటీగారు నిలుచుకొని ప్రారంభోపన్యాసం ఇంగ్లీషులో గావించగా తహశీల్దారు కూర్చొని తెలుగుతర్జుమాచేసిరి. సభలో రాజకీయాలువస్తున్నవని గిల్లిటీగారు తెల్లగా వెలవెలబోయారు. వారు ప్లాటుఫారందాటగానే రామానాయుడు, రంగాచారిగారలు ప్లాటుఫారం ఎక్కారు. వెంటనే రైతు సంఘ సెక్రటరీన్నీ, యూనియన్‌బోర్డు ప్రెసిడెంటున్నూ, యుద్ధకమిటీకార్యదర్శిన్నీ, గిల్లిటీగారి శిష్యులున్నూ అయిన యర్రంరెడ్డి లక్ష్మీనారాయణరెడ్డిగారు రంగాచారిని ఒకముఖము దెబ్బ కొట్టుతూ కూర్చుకారితో గద్దించారు. ఆ తర్వాత రాత్రి నాలుగువేలమంది హాజరై జరిగిన పెద్ద బహిరంగసభలో ఈ జరగంది కాంగ్రెసు రాజకీయాలకు గుర్తున్నీ, రామానాయుడు-రంగాచారి గారలు అనాదు రైతుసభ పేరుతో జరిగిన బూటక నాటకాన్ని గూర్చిన్నీ లక్ష్మీనారాయణరెడ్డిగారి దౌర్జన్యాన్ని గూర్చిన్నీ మాట్లాడిరి. ఆ దౌర్జన్యాన్ని అందరు నిరసించి ఉమ్మి వేసిరి. అతన్ని ప్రెసిడెంటుగా రాజీనామా పెట్టిపొమ్మని కేకలువేసిరి.

నిప్పు పెట్టెమీద 150 లక్షల అదనపు పన్ను

నిప్పు పెట్టె మీద విధిస్తున్న సుంకపురేటును రెండింతలు చేశారు. 150 లక్షల ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది. ఇందువలన ఒక నిప్పుపెట్టె అర్ధణా అయింది.

విమానాలు తయారు

అమెరికాలో జనవరిమాసంలో 1086 విమానాలు తయారైనవి. వాటిలో 957 విమానాలను ఇంగ్లండులోని సైనికశాఖావసరాలకు ఇస్తారట.

మునిసిపల్ టీచర్లపోస్టులు భర్తీచేయరా?

నెల్లూరు మునిసిపాలిటీలో టీచర్లపోస్టులకు సంబంధించి, నియామకాలను నిరవధికంగా వాయిదావేయడం దారుణం. ఏళ్ళతరబడి వాయిదాలు పడినతర్వాత గత డిసెంబరులో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. అవినీతి ఆరోపణలతో అవి ఆఖరిక్షణంలో రద్దయినాయి. పరీక్షలు రద్దుచేసేసమయంలో నెలలోపల కలెక్టరు ఆధ్వర్యంలో తిరిగి నిర్వహిస్తామని ఛేర్మన్ శ్రీ టి. రమేష్‌రెడ్డి ప్రకటించారు. ఆమాటచెప్పి నాలుగు నెలలైపోతున్నది. ప్రభుత్వంనుంచి అనుమతి వచ్చి కూడా నెలదాటుతున్నది. కాని ఛేర్మన్ గారు ఆ విషయమే పట్టించుకోవడంలేదు. కనీసం పరీక్షలు నిర్వహిస్తామన్న ఆలోచనకూడా చేయడంలేదు. ఉపాధ్యాయ శిక్షణపొందిన ఎందరో నిరుద్యోగ యువతీయువకులు ఎన్ని సంవత్సరాలనుంచో ఈ ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్నారు.

ఖాళీలనుపూరించడానికి ప్రభుత్వ అనుమతిరాక పలుశాఖలు ఇబ్బందిపడుతుంటే, ప్రభుత్వం అనుమతి ఇచ్చిన పోస్టులను పూర్తిచేయలేని అసమర్థతతో మునిసిపాలిటీ వుండడం సిగ్గుచేటైన విషయం. నిరుద్యోగుల కడుపుకొట్టడంతోపాటు, అసలే విద్యాప్రమాణాలులేక అధ్వాన్నంగావున్న మునిసిపల్ స్కూళ్ళు మరింత పతనమైపోతున్నాయి. చదువుచెప్పేవారులేనప్పుడు స్కూళ్ళునడవడమెందుకు?

ప్రభుత్వాన్నేలగిన ఏడు నెలలకు కూడా ఉద్యోగ నియామకాలు చేయలేని అసమర్థనేతలు వుండీ దండగే. తమచేతకానప్పుడు పదవులకు రాజీనామాగోకి పారేసి, అధికారులకు అప్పచెప్పే, వారైనా నిరుద్యోగులకు న్యాయంచేసారుగదా!

నెల్లూరు — ఒక నిరుద్యోగి

ఆమాట చెప్పడానికి సిగ్గువేయలేదా?

నెల్లూరు మునిసిపల్ స్కూళ్ళలో నల్లబల్లలకు రంగువేయడానికి కూడా గతిలేని దుస్థితిలో పడిపోయాము, బోర్డులకు రంగులు వేసేసంగతి అసలింతకాలం తెలియదని ఛేర్మన్ టి. రమేష్‌రెడ్డి చెప్పినట్లు పత్రికలో వార్తచూసి విస్మయం కల్గింది. ఆమాట చెప్పడానికి ఆయనకు సిగ్గువేయకపోవడం సందేహమూ కల్గింది.

నెల్లూరు మునిసిపాలిటీ ఇంతటి దయనీయస్థితిలో ఇదివరకెప్పుడూ వున్నట్లు మనం వినలేదు. రావలసిన బకాయిలు ఇతర రెవిన్యూ అంతా ముక్కుపిండి దండుతున్నారు. కాని సిబ్బందికి జీతాలివ్వడానికి డబ్బులేదంటున్నారు. ఈ వసూలుచేసినదంతా ఏ 'అభివృద్ధి' కోసం ఖర్చుపెడుతున్నారో అర్థంకాదు. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగానేవుంది. వీధిలైట్లు మెయిన్‌రోడ్లలోకూడా వెలగడం మానివేశాయి. దోమలబెడద తగ్గలేదు. సిబ్బంది జీతాలు ఎన్ని పనికిరాకుండా పోయాయో పర్యవేక్షించే నాథుడేలేడు. డ్రైనేజి పొంగిపొర్లుతూంది. ఈ పరిస్థితులలో ఛేర్మన్, అన్నగారి బుద్ధవిగ్రహానికి 4 కోట్లు తగలేసినట్లు విగ్రహాల స్థాపనకు ఖర్చుపెడుతున్నారు. కాకినేతలను

—కారవ 8 పేటలో

గూడూరులో స్థలం అమ్మబడును

నరసింగరావుపేటలో 40 అంకణముల స్థలం అమ్మబడును.

Contact : Phone 629

జనతా బుక్ స్టాలు

గూడూరు

కంప్యూటర్‌తో మీ ఇంటి కట్టుబడి అంకణానికి రూ.15 మాత్రమే

అంకణానికి రూ. 2,000 మిగుల్చుకోండి.

ఎన్నోచోట్లలో ఎన్నోసార్లు ఎంతో వ్యయప్రయాసలతో తిరిగి అవగాహన చేసుకొని, విదేశీ కంప్యూటర్ పరిజ్ఞానంతో Qualified Engineers చే మీ ఇంటి రూఫ్‌స్లాబ్, బీమ్స్, ఫౌండేషన్స్‌కు, కాంక్రీటు, స్టీలు ఎంత వాడాలి, ఎలా వాడాలి అనేది మా Qualified Engineers మా High Power కంప్యూటర్ ద్వారా మీకు అర్థమయ్యేలా వివరంగా అందచేస్తాము. మీ రూఫ్ స్లాబ్ కేవలం అంకణానికి రూ.15/- ఫీజుతో అందచేస్తాము.

ఒక్కసారి ఆలోచించండి ?

మనం మూడు అంతస్తులకు ఒక్క పిల్లర్ (కాలమ్) కు సుమారు 5 అడుగుల పొడవు, వెడల్పు పునాదిలో (Foundation) ఎంత కమ్మీ, కాంక్రీటు నింపుతున్నాము, అలాగే బీమ్స్, కాలమ్స్, స్లాబ్‌లలో కూడా ఎంత వృధా చేస్తున్నాము. ఇలాగ అయితే విదేశాలలో 80 నుండి 90 అంతస్తులకు ఎంత స్టీలు, కాంక్రీటు వాడాలో మీరే ఆలోచించండి.

అఖిల కంప్యూటర్ ఎయిడెడ్ సివిల్ ఇంజనీరింగ్ సర్వీసెస్

పి.ఏ.యమ్ కాంప్లెక్స్ (సర్వోదయా కాలేజి, S.B.I దగ్గర) నెల్లూరు.

నెల్లూరు చెరువు నీళ్లకు ఆయిల్ కాలుష్యం!

వర్గామిట్టలో వి. ఆర్. వద్దు కాలేజి ప్రక్కన రోడ్డు వెంబడిగ జరిగే మైరా నాకి దిగువ, ఆదిసర్వశిల్ ప్రక్కనే, నెల్లూరు చెరువులో తెల్లవారు జామునుండీ, కార్ ప్రొద్దుపోయే వరకూ ప్రతిరోజూ కనీసం వందలాదిమైనా నెల్లూరు చెరువు నీళ్లలోకి వదిలి, అక్కడే శుభ్రం చేస్తున్నారు. రొయ్యల వంటగ మైరానాకి ఎదురుగానేవున్న అంబేద్కర్ నగర్‌లోని కొందరికి లారీ క్లీనింగ్ ఒక వృత్తిగా మారింది. లారీ బస్సులతో కొన్ని రాత్రిపూట మైదానంలో ఆగి, ఉదయాన్నే చెరువునీటితో శుభ్రపడి తమ వ్యాపారానికి వెళుతున్నాయి.

చెరువులోనికి వరిస్తే కనీసం ఒక 60 గజాల వరకూ చెరువునీరే అడుగునుంచి డీజిల్ ఆయిలు పైకి తేలిపనున్నది!

ఒకప్పుడైతే ఎండాకాలానికి చెరువు ఎండిపోయే పరిస్థితి ఉండేది. ఇప్పుడు పోతిరెడ్డి నీళ్ళు వస్తూండటంవల్ల చెరువు ఎండకుండా ఉండదు రాకిరేవులూ, పశువుల్ని కడగడమూ లారీ క్లీనింగ్ కూడా ఎక్కువైపోయింది. ఈ కాలుష్య కార్యక్రమం నిర్విరామంగా సాగడమేగాక దినదినాభివృద్ధిచెందుతూ ఉంది కూడా. చెరువుగట్టుపైన కొంత కాలం క్రితం, మోటారు వాహనాల్ని శుభ్రపరిచేందుకు సిమెంటు తొట్టెలు కట్టి ఉన్నారుగానీ దానిని ఉపయోగించక పోవడంతో అది పాడైపోయింది.

నెల్లూరు చెరువు నీళ్ళు పాడవకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులది; వారిని కాలుష్యం బారినుండి కాపాడాలి. కలుషితమైన నీళ్లను త్రాగితే వారి ఆరోగ్యం ఏమి కావాలో ఆలోచించండి. నెల్లూరు చెరువులో దినదినానికి ఎక్కువై పోతున్న ఆయిల్ కాలుష్యంపై వారిని అరికట్టుటకు అధికారులు చర్యలు తీసుకోవడం అవసరం.

సింహపురి

బెంగుళూరు నెల్లూరుల మధ్య స్పెషల్ సూపర్ డీలక్స్ బస్‌లు

నెల్లూరు బెంగుళూరుల మధ్య 1 తేది నుండి రెండు స్పెషల్ సూపర్ డీలక్స్ బస్‌లు ప్రవేశ పెట్టింది ఆర్‌టిసి. అంతర్జాతీయ ప్రమాణాలకనుగుణంగా నిర్మించిన బస్‌లలో హైడ్రాలిక్ స్టీరింగ్, క్లచ్‌లు, సింక్రో మెష్ గేర్‌బాక్స్‌లతోపాటు, చేసిస్ కు ఎయిర్ కుషనింగ్ స్ప్రింగులు అమర్చారు. వీటివల్ల రోడ్డుగతుకులవల్లవచ్చే కుదుపులు బస్‌లో ప్రయాణీకులకు బాధించవు. ఈ బస్‌లు వెనుకవైపు దిగించారు. అందువల్ల వెనుక సీట్లలోనివారు సైతం ఎగిరి పడాల్సిన అగత్యం తప్పుతుంది. బస్‌లోపలిభాగాన్ని సౌండ్ ప్రూఫ్ చేసి, రోజ్ గ్రేడియంట్ ప్లోర్ సీటింగ్ అమర్చారు. దానితో రాత్రిపూట సుఖంగా నిద్రపోయే అవకాశం ఏర్పడుతుంది. ఈ అదనపు సౌకర్యాలన్నింటికీ బస్‌కు ఏడు లక్షలు ఖర్చయిందట. ఇంత చేసినవారు ఒక ఎయిర్ కండీషనర్ కూడా బిగించివుంటే మరింత సౌకర్యంగా వుంటే దనుకుంటాము.

ఎమ్మెల్యేలు శ్రీ సి. వి. శేషారెడ్డి, శ్రీ జె. కె. రెడ్డి ఈ బస్‌లను 1 తేది రిబ్బను కత్తిరించారు. రోజూ బెంగుళూరు, నెల్లూరుల మధ్య తిరుగుతాయి.

చెళ్ళపిళ్ళ వర్ధంతి

'కళాసుధ' ఆధ్వర్యంలో 28 తేది సాయంత్రం టౌన్ హాల్ లో స్వర్గీయ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి 41 వర్ధంతి సభ జరిగింది. శ్రీ వాకాటి పెంచలరెడ్డి అధ్యక్షించారు. సంస్కృత కళాశాల మాజీ ప్రిన్సిపల్ శ్రీ కె. ఎస్. రామానుజాచార్యులు మాట్లాడుతూ ప్రౌఢశాస్త్రాయికి దిగివచ్చిన మహాకవులైన తిరుపతి వేంకట కవులలో ఒకరైన స్వర్గీయ చెళ్ళపిళ్ళ తెలుగువెలుగు వెదజల్లిన కవిభాస్కరుడని ప్రస్తుతించారు. తమ నాటకాలద్వారా తేట తెలుగు పద్యాలతో, అతిసామాన్యులనూ ఆకట్టుకొనే సంవిధానంతో శారదాన్ని తెలుగుప్రజలకు సుపరిచితం చేసిన మహనీయుడని కీర్తించారు. జంటకవుల్లో ఒకరైన 'తిరుపతి' కవి మరణించినా-తానొక్కడే చేసిన సాహితీ సృష్టిని సైతం జంటకవుల పేరుతో ప్రాచుర్యంలోకి తెచ్చిన చెళ్ళపిళ్ళ ఆదర్శమూర్తి అన్నారు శ్రీ రామానుజాచార్యులు.

సంస్కృత, తెలుగునాటకాలలో అద్వితీయ ప్రావీణ్యం చూపిన శ్రీ దుర్భాకుల వెంకటసుబ్బయ్య, పురుష పాత్రలనూ అద్భుతంగాపోషించి, మెప్పించిన శ్రీమతి అబ్బూరి కమలాదేవిని కళాసుధ సత్కరించింది. శ్రీ వైద్యుల శ్రీనివాసరావు ఈ సభకు స్వాగత వందనాలాచరించారు.

ఐ ఎన్ టి యు సి యూత్ కమిటీ

నెల్లూరుజిల్లా ఐ ఎన్ టి యు సి యువజన విభాగానికి కార్యవర్గం నియమించారు. అధ్యక్షుడుగా శ్రీ పి. లీలామోహనకుమార్, ఉపాధ్యక్షుడుగా శ్రీ వి. రామమోహనరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కనమర్ల పూడి రాఘవ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ బల్లాల రమేష్, సహాయ కార్యదర్శిగా శ్రీ షేక్ మొహిద్దీన్ నియమితులైనారు శ్రీ వై. ఇ. ప్రసాదరావు ఈ కమిటీని కన్వీనరు.

ఆనం సంజీవరెడ్డికి వైశ్యుల సన్మానం

జిల్లా కాం. అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డిని 1 తేది, స్టోన్‌హౌస్‌పేటలోని శ్రీ ఆదెప్పనాయుడు కళ్యాణ మండపంలో వైశ్యులు ఘనంగా సత్కరించారు. ఆర్య వైశ్య సంక్షేమ మహాసభ అధ్యక్షుడు శ్రీ మాదాలగోపాలయ్య అధ్యక్షించారు మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారు. సంజీవరెడ్డి కోని సుగుణాలన్నింటినీ కొత్తగా అన్వేషించి జా బి తా తయారుచేసుకొని వచ్చినట్లున్నారు. చెప్పినమాట చెప్పకుండా

—కొరవ 9 వ పేజీలో

బుజబుజ నెల్లూరులో ఇండ్లప్లాట్లు అమ్మబడును

నెల్లూరుకు సమీపం బుజబుజ నెల్లూరులో విద్యుత్ కాలనీ ప్రక్కన మంచి నీటివసతిగల 33⅓ అంకణముల ఇండ్లప్లాట్లు 52 అమ్మబడును.


వివరములకు :

కె. విక్రమ్‌కుమార్‌రెడ్డి

25 సరస్వతినగర్, లేడీస్ పాలిటెక్నిక్ ప్రక్కన

నెల్లూరు-3 ఫోన్ : 24000, 28741, 23247

విదేశీయానము



మా మిత్రులు, గౌరవనీయులు

రొ. శ్రీ జి. బి. కె. రెడ్డి

రోటరీక్లబ్ తరఫున గ్రూప్ స్టడీ స్కీమ్ ప్రోగ్రామ్‌టీమ్ లీడర్‌గా ఆస్ట్రేలియా సందర్శనకుపోవు సందర్భంలో వారి విదేశయానము జయప్రదము, శుభప్రదము కావాలని ఆకాంక్షిస్తున్నాము.

ఎస్. సి. బాషా డెవలప్‌మెంట్ ఆఫీసర్, నేషనల్ ఇన్సూరెన్స్ కంపెని

ఫోన్ : 27678, 22056 నెల్లూరు.

సంజాయిషీ ఇవ్వాలి!

జయంపు కృష్ణ

ఏమన్నాయి?
ఏమంటున్నాయి?
నిన్నటివరకు నిప్పులు కురిపించి,
నేడు తప్పించుకొన్న
మోసపు మరఫిరంగులు?
రాజకీయ రంగులు
నియంతల హంగులు
రక్తదాహపు పొంగులు
హతుల అర్తంలో
యూదమంటున్నాయి; మృతుల
జాడలు మూతమంటున్నాయి.
బయటకెళ్ళిన భర్త
ఆర్తనాదం ఏ దిశలో?
స్కూలుకెళ్ళిన బిడ్డ
మట్టికరిచింది ఏ దిశలో?
బెంకెస్‌లోని అమ్మ
గుండె కరిగిన ధ్వని
యుద్ధరంగంలో కొడుకు
ఆంతరించిన విలాపం!
స్కడ్‌లు, పేట్రియాట్‌ల
అరచి దీపావళి సంబరాల
ఏ ఆంబరాల ఆడంబరాలు?
ఎవరికోసం యుద్ధం?
ఎవరిది గెలుపు? ఓటమి?
విజ్ఞానం అజ్ఞానానికా!
వివేకం మానవ వినాశనానికా?
సమాధానం చెప్పాలి!
సంజాయిషీ ఇవ్వాలి!
ఎదురుచూస్తున్న మానవాళికి;
వెక్కిళ్ళు, ఆగని మనోవ్యధకు!!

[గల్ఫ్‌యుద్ధం తాత్కాలికంగా ఆగినసమయాన్ని పురస్కరించుకుని —రచయిత]

సణుగుడు

* శీనయ్య కాంగ్రెస్‌కు ఇంకా 500 సభలు బాకీ వున్నాడు!

తెలుగుదేశానికి వ్యతిరేకంగా రెండు వందల యాభై సభలు పెట్టి, కాంగ్రెస్‌కు సేవచేశానని నేదురుమల్లి జనార్ధనరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారికోరిక తీవ్రమైపోయింది నోరు విప్పి మాట్లాడితే ఈ సెల్ఫ్ డబ్బామోత బాయించకుండా వుండలేకపోతున్నాడాయన ఆత్మస్తుతి పరనింద మనిషి పతనానికి చరమాంకంగా పెద్దలు. శీనయ్యకు అవి రెండూ ప్రథమాంకంలోనే సంక్రమించాయి. తన్ను తాను పొగడుకోవడం, అవతలివాడి నెత్తిన దుమ్ము తిపోయడం ఆయన నిత్యకృత్యం. వయం కాని దీర్ఘకాలిక జబ్బు మాదిరి ఆయన్ను రంమాటలదురద అంటుకున్నట్టుందిపాపం. మనల్ని అడిగివుంటే మంచి డాక్టర్‌ను సిఫార్సు చేసివుండవచ్చు-అడగలేదుకాబట్టి ఆ గోల మనకనవసరం.

అయితే 250 సభల డైలాగ్ విన్నప్పుడల్లా నాకు ఒక ప్రశ్న అడగాలనిపిస్తుంటుంది. తన పదిమందిచేసిన రాజీనామా కూడా విఫలమైన తర్వాత, ఎన్టీఆర్ మెడపట్టి తనను బయటకు త్రోసిపారేయడంతో, ఆ అక్కసు వెళ్ళగక్కడానికి ఊరూరు తిరిగి మీటింగులు పెట్టింది నిజమే దాని సంఖ్య 250 అని ఆయనచెప్పే సంఖ్యనూ విశ్వసిస్తాం. కాంగ్రెస్‌ను ఉద్ధరించడానికి

డోలేంద్ర

వాటన్నింటిలో నోరుఆరగదీసుకున్నాడనీ ఒప్పుకుందాం. అయితే అంతకు క్రితం తెలుగుదేశంలోచేరి కాంగ్రెస్‌ను తిట్టిపోసిన సభల సంఖ్య సంగతేమిటి?

ఆయన మాటలు లెక్కల్లో వున్నాయి కాబట్టి, మనమూ జమాఖర్చుల బేరీజు వేయడం సమంజసం. కాంగ్రెస్‌లో చేరిన

—కొరవ 9 పేజీలో





నెల్లూరు వార్తలు

విలేఖరి

మంత్రులు

సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి లక్ష్మీదేవి 4 తేది ఉదయం నెల్లూరు వచ్చారు. ఇందిరాభవన్‌లో డి.సి.సి. నేత శ్రీ ఆనం సంజీవరెడ్డి నేతృత్వంలో జరిగిన హరిజన సర్పంచుల సదస్సులో పాల్గొన్నారు. మధ్యాహ్నం గుడూరు పాతకాల సందర్శించారు, కృష్ణపట్నం రేవు పై కేంద్రం ప్రారంభించారు.

• • •

గిరిజన సంక్షేమ మంత్రి శ్రీ భీమరావు 7 తేది నెల్లూరు వచ్చారు. గిరిజన సదస్సు ప్రారంభోత్సవం ఆయన కార్యక్రమం. ఆదివాసి సేవాసంఘం కార్యాలయం, కొన్ని హాస్టళ్ళు సందర్శించారు.

మునిసిపాలిటీపై ప్రభుత్వ దర్యాప్తు?

నెల్లూరు మునిసిపాలిటీ వ్యవహారాలపై దర్యాప్తుకు ప్రభుత్వం సంకల్పించినట్లు విశ్వసనీయంగా తెలుస్తూంది. బడ్జెట్‌తో పొందని వ్యయం, ఒక పథకానికి కేటాయించిన నిధుల మరొకదానికి మళ్ళించడం, కాంట్రాక్టు పనుల్లో శివియేషన్ పేరుతో నిధుల దుర్వినియోగం అనే మూడు అంశాలపై ప్రాథమిక విచారణ జరపమని మునిసిపల్ డైరెక్టరు నుంచి నెల్లూరులోని రీజనల్ జాయింట్ డైరెక్టరుకు రంగి సందేశం అందినట్లు విశ్వసనీయ సమాచారం, దానిపై వారు కమీషనరును వివరాలు కోరారట. అయితే ఏ అధికారి దీన్ని నిర్ధారించడంలేదు. దర్యాప్తు రహస్యంగా సాగుతున్నది.

నెల్లూరు మునిసిపాలిటీలో ఏ శాఖ జరుపాలేగాని, ప్రతి ఫైలులోనూ ఒక అవినీతి దాగివుంది. నిష్పక్షపాతంగా విచారణ జరిపితే కావలసి వస్తేనని నెల్లూరు పట్టణం ఖాయమంటున్నారు. రమేష్‌రెడ్డిగారి పరిపాలన అంత మనంగా వుంతన్నమాట.

రు 100ల దొంగనోట్లు టౌన్‌లో మారుతున్నాయి

నెల్లూరు టౌనులో వందరూపాయల దొంగనోట్లు విస్తృతంగా చలామణిలో వున్నట్లు తెలుస్తున్నది. మొన్న 4 తేది ఉదయం విద్యుత్ కార్యాలయంలో ఒక నోటు పట్టుబడింది. స్థానిక దారపల్లికి ఒకరాని పేరునున్న ఎలక్ట్రిక్ బిల్లు కట్టడానికి కౌంటర్‌లో వచ్చిన సొమ్ములో ఈ నోటు కన్పించింది. సిబ్బంది వెంటనే దాన్ని గుర్తించి, బిల్లు చెల్లించిన వ్యక్తి నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేయించుకొని, స్టేట్ బ్యాంక్ అధికారులకు అప్పజెప్పారట. ఎలక్ట్రిక్ చట్టం ప్రకారం విద్యుత్ శ్రీ నాయుడు ఈ చర్య తీసుకున్నారు.

ఈనోటు చూడడానికి అసలు నోటు వలెనేవుందట. చుట్టూవున్న తెల్లమార్జిన్‌తో వ్యత్యాసం కన్పించిందట. ఏమరుపాటుగా వుంటే, అసలు నోట్ల మధ్య దానిని గుర్తించడం కష్టమట. ఇటువంటి నోట్లు టౌన్‌లో ఇంకెన్ని చలామణిలో వున్నాయో తెలియదు.

కోటలో ఏం మధ్య పదిరూపాయల దొంగనోటు ఒకటి దొరికింది. నెల్లూరు టౌన్‌లోనే ఒకటి రెండు చోట్ల ఇలాంటి రూపాయలనోట్లు గుర్తింపబడ్డాయని, అయితే వ్యాపారస్తులు అవి చమకగ్గరుంటే తేవొని సమస్యలతో పోయనే భయంతో చెప్పుకోలేకపోతున్నారని తెలుస్తున్నది. నోట్లు తీసుకునేటప్పుడు ఒళ్ళుతగ్గి పెట్టుకొని, పరిశీలించి చూసుకోవడం ఉత్తమంగా కన్పిస్తున్నది.

తుఫాను వెలిసింది!

విద్యుత్ దొంగరవాణాను అరికట్టిన ఆర్ ఐ ఎ. బాలకృష్ణారెడ్డిని ట్రైవ్ ఫాటస్ అరెస్టుచేసి, జేజేలు రగిలించిన సందర్భంలో నెల్లూరుకు దక్షిణంగా అరవై మైళ్ళదూరంలో కేంద్రీకృతమైన వాయుగుండం, జిల్లాలోని రెవిన్యూ సిబ్బంది నిరసనోద్యమం పెనుతుఫానుగా మారి జిల్లా రెవిన్యూ కార్యాలయాలను స్తంభింపజేసి, ట్రైవ్ ఎస్. ఐ ఎల్. గంగాధరం సస్పెన్షన్‌తో అధికారం కాపాడి ఉద్యమం జిల్లా సరిహద్దులదాటి బయటికి పడిపోయింది. నష్టమేమీలేదు.

దీంపై పోలీస్ నిరసన గలిబాన ప్రారంభించాడుగదా!

ఆస్ట్రేలియాకు జి. వి. కె.

కోటరీవారి గ్రూప్ స్టడీ ఎక్స్ఛేంజి ప్రోగ్రాం క్రింద మన శ్రీ జి. వి. కె. రెడ్డి లీడరుగా ఐదుగురు సభ్యులు కలిగిన బృందం 18 తేది ఆస్ట్రేలియాకు బయలుదేరి వెళ్తున్నది.

ఈ బృందంలో జి. వి. కె. కాక మరో నెల్లూరీయుడు డాక్టర్ మహంకాళి శివకుమార్; ఆదోని, బీదర్, దావణగిరి, హరిహరకు చెందిన ఒక్కొక్క సభ్యుడు వున్నారు. ఆస్ట్రేలియాలో వీరి పర్యటన నెలరోజులు.

వయస్సు వ్యవసాయ నిర్మాణాన్, ఆర్ట్స్, సీనియర్ రొటేరియన్ మన జి. వి. కె. బృందానికి మా శుభాకాంక్షలు.

డాగ్ షో

కెన్నెల్ క్లబ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 7 తేది టవున్‌హాలులో కుక్కల ప్రదర్శన జరుగుతుందని పెట్‌నర అసిస్టెంటు డైరెక్టరు శ్రీ మదగప్పశెట్టి తెలియజేస్తున్నారు.

నెల్లూరు బజారు

మొలగొలుకు 9672 (పాతవి)	2600.00
,, క్రొత్తవి	1800.00
,, 9674	2700.00
ఐ ఆర్ 20	1825.00
,, 64	1650.00
మొలగొలుకు బియ్యం (70 కి)	260.00

WANTED

Post graduates in Maths, Physics, Chemistry, Botany, Zoology& English·
Contact Immediately in person

THE PRINCIPAL
Narayana Residential Jr. College
Bramhadevam, Nellore.

ఇల్లు అమ్మబడును

నిప్పో ఫ్యాక్టరీ దగ్గరలోవున్న జర్నలిస్టు కాలనీ ప్రక్కన వున్న న్యూ మిలిటరీ కాలనీలో 16½ అంకణముల స్థలంలో సుమారు 9½ అంకణముల కొత్తగా కట్టిన ఇల్లు అమ్మబడును. వివరములకు :

ఇండియన్ ఆటో ఎలక్ట్రికల్స్
విజయశ్రీ లాడ్జి-నెల్లూరు లేదా :
పి. జనార్ధనరెడ్డి,
Asst Stores Officer, నిప్పో ఫ్యాక్టరీ-నెల్లూరు


ఇల్లు అమ్మబడును

నెల్లూరు రంగనాయకులపేట ఆనకట్ట రోడ్డు W 8/556 తేరుకు ఎదురుగ 31 అంకణముల స్థలములో 24 అంకణముల కట్టుబడి మిద్దె యిల్లు విక్రయించబడును. కావలసినవారు పై విలాసములో

శ్రీ సుబ్బారావుగారిని
సంప్రదించండి

మీ ఆతిథ్యసేవలో ఐదేళ్లు నిండుతున్నాయి-
మీ ఆదరణను మళ్ళీ, మళ్ళీ వాంఛిస్తున్నాం!

నెల్లూరు మర్యాదలకు ప్రసిద్ధి-
నెల్లూరులో మర్యాదలకు మొదటి
వారిగా ప్రసిద్ధి పొందాం-
పొందికైన గదులు-
కంటికింపైనరంగులు-
